# Interactive session of Resident Commissioners and Nodal Officers of North-East States with DrRajkumarRanjan Singh, Minister of State for External Affairs

September 10, 2021

# విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి డా. రాజ్‌కుమార్ రంజన్ సింగ్‌తో ఈశాన్య రాష్ట్రాలకు చెందిన రెసిడెంట్ కమిషనర్‌లు మరియు నోడల్ ఆఫీసర్‌ల ఇంటరాక్టివ్ సెషన్

సెప్టెంబర్ 10, 2021

గౌరవనీయ విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి (ఎంఓఎస్) డా. రాజ్‌కుమార్ రంజన్ సింగ్‌తో ఈశాన్య రాష్ట్రాల రెసిడెంట్ కమిషనర్ల (ఆర్‌సీలు) ఇంటరాక్షన్ నేడు (సెప్టెంబర్ 10న) విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ)కు చెందిన రాష్ట్రాల విభాగం ద్వారా జనహర్‌లాల్ నెహ్రూ భవన్‌లో నిర్వహించబడింది. ఈశాన్య రాష్ట్రాలు తమ విదేశీ సంప్రదింపులను ఎలా నిర్వహించాలనే దానిపై ఈశాన్య ప్రాంతంలోని రాష్ట్రాలకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించడం కోసం ఏర్పాటు చేసిన మొట్టమొదటి సమావేశం ఇది. 2021 ఆగస్ట్ 6న గౌరవనీయ ప్రధాన మంత్రి జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో పేర్కొన్న విజన్‌ను సాకారం చేసే సందర్భంలో, ఈ సమావేశం నిర్వహించడం అనేది అత్యంత కీలకంగా నిలుస్తోంది. ఈ సమావేశానికి 8 ఈశాన్య రాష్ట్రాలైన అరుణాచల్ ప్రదేశ్, అస్సోమ్, మణిపూర్, మేఘాలయ, మిజోరమ్, త్రిపుర, నాగాలాండ్ మరియు సిక్కిమ్‌లకు చెందిన ఆర్‌సీలు ఇంకా నోడల్ ఆఫీసర్లు హాజరయ్యారు.

ఓఎస్‌డీ (రాష్ట్రాలు) శ్రీ సి. రాజశేఖర్ తన స్వాగతోపన్యాసంలో మాట్లాడుతూ, దేశ భద్రత మరియు సుసంపన్నతలకు కీలకంగా నిలుస్తున్న ఈశాన్య రాష్ట్రాలపై ఎంఈఏ ప్రధానంగా దృష్టిసారిస్తోందని పునరుద్ఘాటించారు. ఆయా రాష్ట్రాల్లో ఎగుమతులను పెంపొందించుకోవడానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాల్సిందిగా ప్రధాన మంత్రి రాష్ట్రాలకు చేసిన సూచనను ఆయన గుర్తుచేశారు.

ఎంఓఎస్ గౌరవనీయ డా. రాజ్‌కుమార్ రంజన్ సింగ్ తన ప్రత్యేక ప్రసంగంలో మాట్లాడుతూ, ఈశాన్య రాష్ట్రాలు తమ ప్రాంతంలో ఎగుమతులను ప్రోత్సహించడం అలాగే విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో ప్రపంచవ్యాప్తంగా భారత్ పట్ల ఉన్న సద్భావనను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని కోరారు. తద్వారా

భారత్ లక్ష్యంగా నిర్దేశించుకున్న 400 బిలియన్ డాలర్ల వార్షిక ఎగుమతులు సాకారం అయ్యేందుకు దోహదం చేస్తుందనన్నారు.

సెక్రటరీ (ఈఆర్) శ్రీ దమ్ము రవి ఈ సంప్రదింపులకు సంబంధించిన నిర్మాణాత్మక అంశాలను క్రోడీకరించారు అలాగే తదుపరి చేపట్టాల్సిన చర్యలపై సమావేశానికి దిశానిర్దేశం చేశారు. మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో ఈ ఏడాది చివరికల్లా ఈశాన్య రాష్ట్రాల రౌండ్ టేబుల్‌ను ప్రారంభించడం కూడా ఇందులో ఉంది. భారత ప్రభుత్వం మరియు ఎంఈఏలకు చెందిన సీనియర్ అధికారులు తమ ఆలోచనాత్మక ప్రసంగాలతో సెషన్‌ను మరింత ఫలవంతం చేశారు. అన్ని రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలు తమ విదేశీ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా చేపట్టడానికి తోడ్పాటు అందించడం కోసం ప్రధానంగా గౌరవనీయ ప్రధాన మంత్రి సూచన మేరకు రాష్ట్రాల విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

**న్యూఢిల్లీ**

**సెప్టెంబర్ 10, 2021**

**DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.**